# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 26.5.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+ 32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 332 ‖ వెల (Price) రూ.8.00

తదియ

ఆదివారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-45. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత ఋతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: తదియ సాయంత్రం 6-06 వరకు. నక్షత్రం: మూల ఉదయం 10-35 వరకు, తదుపరి పూర్వాషాఢ. వర్జ్యం: ఉదయం 8-58 నుంచి ఉదయం 10-36 వరకు, పునర్ వర్జ్యం: రాత్రి 8-03 నుంచి రాత్రి 9-38 వరకు. రాహుకాలం: సాయంత్రం 5-06 నుంచి సాయంత్రం 6-43 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-59 నుంచి సాయంత్రం 5-51 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 4-59 నుంచి తెల్లవారుజామున 5-51 వరకు. సంకష్టహర చతుర్థి, చంద్రోదయం రాత్రి 9-38 గంటలకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## ఐపీఎల్ ఫైనల్ ఫైట్

నేడు హైదరాబాద్, కోల్‌కతా తుది పోరు

జోరు మీదున్న ఇరు జట్లు

› 14

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# కరెంట్ కోత

## అంత్యక్రియలకు వ్యథ

**కరెంట్ లేక.. బోర్లు పోయక స్నానానికి తిప్పలు**

**మినరల్ వాటర్‌తో స్నానం చేసి తల్లికి తలకొరివి**

**భగీరథ నల్లా కింద స్నానం చేసిన కుటుంబ సభ్యులు**



మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో మిషన్ భగీరథ నల్లా నీటితో స్నానం చేస్తున్న రమేశ్ బంధువులు

**'మా తండ్రి మరణిస్తే ఊరికెళ్లాము అధ్యక్షా. దహన సంస్కారాలయ్యాక స్నానం చేసి ఇంటికి పోవాలి. నాకున్న పరిచయాలతో కరెంట్ ఏపిచ్చుకుని బోరు ఆన్‌చేస్తే లోఓల్టేజీతో అది నీళ్లు పోస్తలేదు. నెత్తిమీద నీళ్లు చల్లుకుని ఇంటికి వచ్చినం' ఈ మాటలన్నది ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి. టీడీపీ ఎమ్మెల్యేగా ఉమ్మడి రాష్ట్రంలో కరెంట్ కష్టాలపై అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలివి. అలాంటి కష్టాన్ని స్వయంగా అనుభవించిన రేవంత్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలోనే ఓ సామాన్యుడికి సైతం అదే చేదు అనుభవం ఎదురైంది.**

భీమారం, మే 25 : కన్నతల్లి కన్నుమూసిన దుఃఖాన్ని దిగమింగుకుని.. అంతిమసంస్కారాలు పూర్తి చేయాలనుకున్న కొడుకుకు కరెంట్ కోతలు తిప్పలు పెట్టాయి. కన్నుమూసిన తల్లిని పక్కన పెట్టుకుని కరెంట్ కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పుట్టెడు దుఃఖంలోనూ కరెంటోళ్లకు ఫోన్ చేస్తే కరెంట్ రాదని కరాఖండిగా చెప్పడంతో గంట తర్వాత › 10వ పేజీలో

## విద్యుత్తు కోతలు ఉండొద్దు

నిర్లక్ష్యం వహిస్తే వేటు.. విపత్తు నివారణకు కొత్త వ్యవస్థ

డ్రగ్స్ కేసులో సెలబ్రిటీలున్నా ఉపేక్షించొద్దు: రేవంత్ › 12



# మేడిగడ్డ బరాజ్ సేఫ్!

**ఏడో బ్లాక్ మినహా అన్నీ భద్రమే..**

20వ పిల్లర్ పునాది కింద ఉన్నది అగాధం కాదు.. బొయ్యారం మాత్రమే

సీకెంట్ పైల్స్ వైఫల్యమే ఇందుకు కారణం

వెయ్యి క్యూబిక్ మీటర్ల మేర ఇసుక కోత

ఫలితంగానే కుంగుబాటుకు గురైన పిల్లర్

గ్రౌటింగ్ పూర్తిచేస్తే యథావిధిగా నిర్వహణ

వెల్లడించిన ఈఆర్టీ, జీపీఆర్ నివేదికలు

మరోసారి సీడబ్ల్యూపీఆర్‌ఎస్ అధ్యయనం

ఆ దిశగా ఇప్పటికే పనులు ప్రారంభం

మేడిగడ్డ బరాజ్ ఏడో బ్లాక్‌లోని 20వ పిల్లర్ వద్ద సీకెంట్ పైల్స్‌లో వాటిల్లిన లోపం కారణంగా పునాది కింది నుంచి నీరు ప్రవహించి ఇసుక, మట్టి కోతకు గురైంది. దీని వల్ల ఖాళీ (బొయ్యారం) ఏర్పడి పిల్లర్ కుంగింది. మొత్తం 8 బ్లాకుల్లో ఏడో బ్లాక్ మినహా అన్నీ సురక్షితంగానే ఉన్నాయి.

**ఈఆర్టీ, జీపీఆర్ పరీక్షల్లో తేలిన నిజమిది..**

హైదరాబాద్, మే25 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్ పూర్తి భద్రంగానే ఉన్నది. ఇందులో ఏడో బ్లాక్ మినహా మిగిలిన ఏడు బ్లాకులన్నీ సురక్షితంగా ఉన్నాయి. ఈ నెల 23న సాయంత్రం 16వ నంబర్ గేటు ఎత్తే సందర్భంలో భారీ శబ్దాలు వచ్చి 20వ పిల్లర్ ముందు భాగంలో పెద్ద గొయ్యి పడిందని, అది బరాజ్ కింది దాకా ఉన్నట్టు అనిపిస్తున్నదని, ఒక చివరి నుంచి మరో చివరి దాకా పెద్ద అగాధంలా ఏర్పడి ఉంటుందని కొన్ని పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. ఇలాంటి అసత్య ప్రచారాలతో జరిగిన రాద్ధాంతంపైనా ఇంజినీర్లలో అసహనం వ్యక్తమైంది. బరాజ్ వద్ద శబ్దాలు, అగాధమని ప్రచారం కావడంతో నిపుణుల కమిటీ నిజానిజాలను వెల్లడించింది. సీకెంట్ పైల్స్ లోపం వల్లే ఏడో బ్లాక్ రాఫ్ట్ (పునాది) కింద ఇసుక కొంత మేర కొట్టుకుపోయిందని, ఫలితంగానే 20వ పిల్లర్ కుంగిందని, ఆ బ్లాక్ వద్ద ఏర్పడింది బొయ్యారం మాత్రమేనని, అగాధం ఏమాత్రం కాదని, ఇది మినహా బరాజ్ మొత్తంలో ఎక్కడా సాంకేతిక లోపాలు లేవని తేల్చింది. బరాజ్ నిర్మాణ ఏజెన్సీ చేయించిన ఎలక్ట్రోడ్ రెసిస్టివిటీ (ఈఆర్టీ), గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ టెస్ట్ నివేదికల్లో ఇది వెల్లడైంది. ఇసుక, సిమెంట్ గ్రౌటింగ్ చేసి బరాజ్‌ను తాత్కాలికంగా వినియోగించుకునేందుకు అడ్డంకులు లేవని అధికారవర్గాలు సైతం వెల్లడిస్తున్నాయి. ఇప్పటికే నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నిపుణుల కమిటీ బరాజ్ రక్షణకు పలు సిఫారసులు చేయగా, ఆ మేరకు పనులు సైతం కొనసాగుతున్నాయి. వానలు పడేలోగా ఇవి పూర్తిచేయాలని అధికారయంత్రాంగం లక్ష్యం పెట్టుకున్నది. మేడిగడ్డ బరాజ్‌లో మొత్తం 8 బ్లాక్‌లున్నాయి. వీటన్నిటిలో మొత్తం 85గేట్లున్నాయి. ఇందులో ఏడో బ్లాక్‌లోని 20వ పిల్లర్ కుంగుబాటు కారణాలను తెలుసుకునేందుకు › 12వ పేజీలో

# బడి గంట మోగేది 9 గంటలకే..

**ప్రాథమిక, ప్రాథమికోన్నత బడుల్లో అమలు**

**తాజాగా మార్పుచేసిన విద్యాశాఖ**

**జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం**

**2024-25 విద్యా క్యాలెండర్ విడుదల**



హైదరాబాద్, మే 25 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత బడుల పనివేళలను పాఠశాల విద్యాశాఖ మళ్లీ మార్చింది. ఉదయం 9 గంటలకే బడులు ప్రారంభమవుతాయని పేర్కొన్నది. 2024 –25 విద్యాసంవత్సరం నుంచి తాజా పనివేళలు అమల్లో ఉంటాయని ఎస్సీఈఆర్టీ అధికారులు ప్రకటించారు. గతంలో 9 గంటలకే బడులు ప్రారంభమయ్యేవి. కానీ, అప్పట్లో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి విజ్ఞప్తి మేరకు ప్రాథమిక పాఠశాలల బడివేళలను ఉదయం 9:30 గంటలకు మార్చారు. ఒకే ఇంట్లో ఇద్దరు విద్యార్థులుంటే ఒకరిని ఉదయం 9గంటలకు, మరొకరిని ఉదయం 9:30 గంటలకు బడికి తీసుకెళ్లాల్సి ఉండటంతో తల్లిదండ్రులు ఇబ్బందిపడుతున్నారని, కావున మార్చాలని అప్పట్లో కోరగా బడి పనివేళలను మార్చారు. మళ్లీ ఇప్పుడా నిర్ణయాన్ని ఉపసంహరించి ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలను తిరిగి ఉదయం 9గంటలకే ప్రారంభించాలని నిర్ణయం తీసుకొన్నారు. ఉన్నత పాఠశాలలు ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతాయి. సాయంత్రం 4:45 గంటల వరకు నిర్వహిస్తారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో మాత్రం ఉదయం 8:45 గంటల నుంచి › 12వ పేజీలో

## తప్పుల తడకగా మూల్యాంకనం › 12

**ఇంటర్ ఫస్టియర్ టాపర్లకు సెకండియర్‌లో తక్కువ మార్కులు**

**రీ వెరిఫికేషన్‌లోనూ అన్యాయం.. ఇంటర్‌బోర్డుకు విద్యార్థులు**

## ఎస్సీ కార్పొరేషన్ విభజన!

**మాదిగ, మాల కార్పొరేషన్లుగా ఏర్పాటు..ఉత్తర్వులు జారీ**

**కోడ్ అనంతరం కులాల చేరికపై ప్రతిపాదనలు** › 10

### • జొన్నకూ తరుగు కోత!



కొనుగోలు కేంద్రంలో తరుగుపేరిట చేస్తున్న దోపిడీని నిరసిస్తూ జొన్న రైతులు రోడ్డెక్కారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో శనివారం రాస్తారోకో చేశారు. తరుగు పేరుతో దోచుకుంటున్నారని, హమాలీలు, లారీ డ్రైవర్లు కూడా పైసలు ఇస్తేనే కాంటాలు వేయడం, తరలించడం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతను ప్రభుత్వం నట్టేట ముంచుతున్నదని, దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం అని నినదించారు. › 10

### • ధాన్యం కొనక వాత!



వడ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నారాయణపేట జిల్లా కోస్గి పట్టణ సమీపంలోని కడండపల్లి గ్రామ గేటు వద్ద శనివారం మద్దూరు వెళ్లే రహదారిపై 2 గంటలపాటు రైతులు బైఠాయించారు. 3,4 రోజుల నుంచి రైస్ మిల్లు చుట్టూ తిరుగుతున్నా టోకెన్లు ఇచ్చి చేతులు దులుపుకొంటున్నారు తప్పితే కొనుగోలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిండీతిప్పలు లేకుండా రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తున్నదని మండిపడ్డారు.

### • విత్తనాలు దొరకక వెత!



విత్తనాల కోసం అన్నదాతలు పడుతున్న అగచాట్లకు ఈ ఫొటో ప్రత్యక్ష నిదర్శనం. జీలుగ విత్తనాల కోసం ఖమ్మం జిల్లా వేంసూరు మండలం పల్లెవాడ, లచ్చన్నగూడెం, కందుకూరు, వేంసూరు సొసైటీల పరిధిలోని రైతులు 2 రోజులుగా సొసైటీ కార్యాలయాల వద్ద పడిగాపులు పడుతున్నారు. విత్తనాలు దొరకుతాయో, లేదోనన్న భయంతో గంటలకొద్దీ క్యూలో నిల్చొని అవస్థలు పడుతున్నారు. శనివారం ఒకరినొకరు తోసుకోవడంతో ఉద్రిక్తత నెలకొన్నది.

ఎమ్మెల్సీ ఎన్నికకు

## ముగిసిన ప్రచారం

**రేపు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్**

› 2









మాకంటే ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చారా?

# నిరూపిస్తే రాజీనామా



- కేసీఆర్ హయాంలో 26.3 లక్షల ఉద్యోగాలు
- మీకు దమ్ముంటే కాదని నిరూపించాలి
- 95 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇచ్చాం
- కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇచ్చారా?
- రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాడు
- కాంగ్రెస్ దెబ్బకు పరిశ్రమలు కూడా పరార్
- కరెంటు కూడా సరఫరా చేయలేని ప్రభుత్వం
- కోమటిరెడ్డి మంత్రి కాదు.. ఆయనో జోకర్
- రాష్ట్రంలో బ్రూ ట్యాక్స్ వసూలు చేస్తున్నరు
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

దేశంలోనే ఎవరూ ఇవ్వనన్ని ఉద్యోగాలు ఇచ్చాం. స్థానికులకు 95 శాతం రిజర్వేషన్ కల్పించాం. ఉమ్మడి రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య తెలంగాణలో ఉద్యోగాల భర్తీ 10 వేలే. కేసీఆర్ హయాంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో 24 లక్షల ఉద్యోగాలిచ్చాం. తెలంగాణకు మించి ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం ఏదైనా ఉందని నిరూపిస్తే తెల్లారే రాజీనామా చేస్తా. 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి వాటికి ఎప్పుడు నోటిఫికేషన్ ఇచ్చారో, ఎప్పుడు పరీక్ష పెట్టారో చెప్పాలి.

- కేటీఆర్

హైదరాబాద్, మే 25 (నమస్తే తెలంగాణ): తెలంగాణకు మించి దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలోనైనా ఎక్కువగా ఉద్యోగాలు ఇచ్చినట్టు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. దేశంలోనే అత్యధికంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు కల్పించిన ఘనత కేసీఆర్ సారథ్యంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. అటెండర్ నుంచి గ్రూప్ –1 అధికారి వరకు స్థానికులకు 95 శాతం రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం మరేదైనా ఉంటే చూపాలని బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు సవాల్ చేశారు. తమ హయాంలో ప్రతి ఏడాది 19 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసినట్టు చెప్పారు. కాంగ్రెస్ మాత్రం 2004 నుంచి 2014 వరకు ఏడాదికి 1000 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసిందని విమర్శించారు. 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి వాటికి ఎప్పుడు నోటిఫికేషన్ ఇచ్చారో, ఎప్పుడు › 3వ పేజీలో



# స్మార్ట్ మీటర్లు మాకొద్దు

విద్యుత్తు బిల్లులు పెరిగిపోయాయి

పదేపదే సరఫరాకు అంతరాయం

**ఆందోళన బాటలో గుజరాత్ ప్రజలు**

వడోదర, మే 25: తమ ఇండ్లకు బలవంతంగా అమర్చిన ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను వెంటనే తీసేసి పాత మీటర్లను పెట్టాలని డిమాండ్ చేస్తూ గుజరాత్‌లో జనం రోడ్డెక్కుతున్నారు. వడోదరలో గత నెల మొదలైన ఈ ఆందోళనలు క్రమంగా సూరత్, రాజ్‌కోట్, జామ్‌నగర్, ఆనంద్, గోద్రా, దాహోద్ నగరాలకు విస్తరించాయి. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలు విద్యుత్తు కార్యాలయాల ముందు నిరసనలు తెలుపుతున్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టిన తర్వాత తమ విద్యుత్తు బిల్లులు భారీగా పెరిగిపోయాయని, పదేపదే కరెంటు పోతున్నదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వీరి మద్దతుగా కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు కూడా నిరసనల్లో పాల్గొంటున్నాయి. దేశవ్యాప్తంగా విద్యుత్తు కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు › 8వ పేజీలో

# గొర్రెల పంపిణీకి గుడ్‌బై!

వంద రోజుల్లోనే రెండో విడత పంపిణీకి హామీ

కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ ప్రకటన

చెప్పాపెట్టకుండా డీడీలు కట్టిన డబ్బులు వాపస్

రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడుతున్న గొల్లకుర్మలు



**గొల్లకుర్మల కుటుంబాల్లో ఆర్థిక వెలుగులు నింపే ఉదాత్త లక్ష్యంతో కేసీఆర్ సర్కారు ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకం అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసింది. అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే రెండో విడత గొర్రెలు పంపిణీ చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు తమవల్ల కాదంటూ పథకాన్ని అటకెక్కించేసింది. లబ్ధిదారులు డీడీల రూపంలో చెల్లించిన సొమ్మును తిరిగి వారి ఖాతాల్లో జమచేస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై గొల్లకురుమలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గొర్రెలు వస్తాయని ఆశతో ఎదురు చూసి సర్కారు చేతిలో మోసపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.**



గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా మా రేకొండలో 47 మంది దరఖాస్తు చేసుకున్నం. లబ్ధిదారుడి వాటా కింద రూ.43,750 డీడీ రూపంలో ప్రభుత్వానికి చెల్లించినం. కేసీఆర్ ప్రభుత్వం రెండో విడతలో గొర్రెలు పంపిణీ చేస్తదనుకున్న టైంలో ఎలక్షన్లు వచ్చినయ్. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. లబ్ధిదారులు కట్టిన డబ్బులను తిరిగి ఖాతాల్లో జమ చేసింది. యాదవులకు తీరని అన్యాయం చేసింది.

-చందవేణి కుమారస్వామి, రేకొండ

హైదరాబాద్/కరీంనగర్, మే 25 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): కులవృత్తులకు జీవం పోసి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా కేసీఆర్ సర్కారు గొర్రెల పంపిణీ పథకాన్ని 2017 జూన్‌లో ప్రారంభించింది. దశలవారీగా అర్హులైన ప్రతి కుటుంబానికి సబ్సిడీ కింద గొర్రెలు పంపిణీ చేయాలని నిర్ణయించింది. 8,109 సొసైటీలను ఏర్పాటు చేయటమే కాదు, 7,32,368 మంది లబ్ధిదారులకు యూనిట్లు అందించాలని భావించింది. ఆ మేరకు మొదటి విడతలో 3,83,552 యూనిట్లను అందించింది. రెండో విడతలో 3,37,816 యూనిట్లు ఇవ్వాలని నిర్ణయించింది. ఒక్కో యూనిట్‌కు అయ్యే ఖర్చు రూ.1,75,000 కాగా, అందులో లబ్ధిదారుల వాటా రూ.43,750, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.1,31,350. గొర్రెలపెంపకందారులు తమ వాటా కింద రూ.43,750కి డీడీలు చెల్లించారు. మొదటి దఫాలో › 2వ పేజీలో